REGD. No. H 18 విడిప్రతి 0–25 పై. 24–11–67 శుక్రవారం

25–11–67 శనివారంనుండి
నెల్లూరు
శ్రీ లీలామహల్ లో
THAT MAN
from
COCODY
గూఢచారి కలరుపిక్చర్

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు
సంపుటి 39 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 46

ధరలు ఎక్కెరోజుల్లో ఖర్చు తక్కువలో భోజనం
కౌశల్యాస్ స్టాలు
★ ★ ★
రెడ్డి అండ్ రెడ్డి
ట్రంకురోడ్డు – నెల్లూరు
ఫోన్: ...

## ఉద్వాసన పొందిన ముఖ్యమంత్రి త్రయం



అజయ్‌ముఖర్జీ
(పశ్చిమ బెంగాల్)



రావ్ వీరేంద్రసింగ్
(హరియానా)



గుర్నామ్‌సింగ్
(పంజాబ్)

# బెంగాల్ కు విముక్తి– ప్రజాస్వామ్యానికి ముక్తి! కమ్యూనిస్టుల సవాల్ కు చక్కని జవాబు–అవకాశవాదానికి చెంపపెట్టు!

కమ్యూనిస్టుల కరాళ దంష్ట్రాలనుండి పశ్చిమబెంగాల్ విముక్తి పొందింది. దేశ రక్షణకు, భద్రతకు ముప్పువాటిల్లే ప్రమాద పరిస్థితులు ఉత్పన్నం కాకముందే గవర్నరు శ్రీ ధర్మవీర, గవర్నరు రూపంలో కేంద్ర ప్రభుత్వము సముచితంగా వ్యవహరించారు, సాహసోపేతంగా చర్యలు తీసుకున్నారు, ప్రజల హర్షామోదాలను పొందారు. ఈ శుభ పరిణామం, ఈ సంతోష సన్నివేశం దేశానికి మరొక దీపావళి!

అదేమిటో ఈ వారంలో మూడు ప్రభుత్వాలనేవి పేట్టిల్లాగా టపటప పడిపోతున్నాయి. అధికారానికి రావడం ఎంత విచిత్రంగా జరిగిందో, పతనం గావడమూ అంత దిగ్భ్రమకరంగానే పరిణమిస్తున్నది. ఎదురుదిరిగిన పశ్చిమబెంగాల్ ప్రభుత్వమూ, అవకాశవాదంతో దినగండాన్ని దాటుకవస్తున్న హరియానా ప్రభుత్వాన్ని ఆయాగవర్నర్లు బర్తరఫ్ చేసేశారు. పశ్చిమ బెంగాల్ కమ్యూనిస్టులు విసరిన సవాలుకు చక్కనిజవాబు వచ్చింది; రావు వీరేంద్ర సింగ్ టక్కుటమార రాజకీయవిద్యల ఆట కట్టింది. మూడో ఆయన–పంజాబు ప్రభుత్వ ముఖ్యమంత్రి శ్రీ గుర్నామ్‌సింగ్– మెజారిటీ కోల్పోయి, తనకు తానుగానే మర్యాదగా రాజీనామా యిచ్చారు. ప్రజానాయకుడు, ప్రజాస్వామ్యవాది గుడ్డుగూను అనుకునే అజయ్‌ముఖర్జీ చేయలేని పనును త్యాగాన్ని గుర్నామ్‌సింగ్ చేయగలిగాడు. గుర్నామ్‌సింగ్ రాజకీయవాదికాడు కాబట్టి, హైకోర్టు న్యాయమూర్తిగా రిటైర్ అయిన వాడు కాబట్టి అజయ్‌వలె, వీరేంద్రసింగు వలె సిగ్గువిడిచి అడ్డమైన పనులు చేయలేకపోయాడు. ఈ కలుషిత వాతావరణంలో గుర్నామ్‌సింగ్ చూపిన ఆదర్శానికి ఆయనను అభినందించడం న్యాయం.

అజయ్ ముఖర్జీ రాక్షసుడేమీకాదు; కమ్యూనిస్టూ కాదు – ఎడమూకాదు, కుడీ కాదు. కాంగ్రెస్‌తత్వం జీర్ణించినవాడే; ప్రజాస్వామ్యంలో విశ్వాసం వున్నవాడే; ప్రజాభిమానానికి అత్యంతంగా పాత్రమైనవాడే; విశుద్ధచరిత్రుడే. కాని, ఏంలాభం? దారితప్పాడు; అధికారపిచ్చి పట్టుకుంది; కీలుబొమ్మయిపోయాడు. అవకాశవాదిగా మారినాడన్నా అపచారంకాదు. కమ్యూనిస్టులమీద కొండంత ఆరోపణలుచేసి, వారి విషకౌగిలినుండి బయటపడి, రాష్ట్రాన్ని కాపాడతానని ప్రకటించి, ఆఖరు నిమిషంలో మాటతప్పిపోయాడు. కమ్యూనిస్టుల బెదరింపుకు భయపడ్డాడో, వారు అధికారంలో లేకుండా తాను అధికారం చేయలేనని జంకాడో, మరేం కారణమో–అడ్డం తిరిగాడు; అనుయాయులను వంచించాడు, ఆత్మవంచన చేసుకున్నాడు. దీన్నిబట్టి ఆయన అవకాశవాదిగాకూడా తయారయ్యాడని భావించవలసివస్తున్నది. పి. సి. ఘోష్ రాజీనామా చేశాక, ఆయనతోడి 17 మంది ప్రముఖులు తీలిపోయ్యారంటే, హుమయూన్ కబీర్ విభేదించాడంటే; తాను తనమంత్రి వర్గంలోని కమ్యూనిస్టు సభ్యుల విపరీత ధోరణులనుగూర్చి, రాష్ట్రంలో విపత్కర పరిస్థితులనుగూర్చి అజయ్‌ముఖర్జీ యిచ్చిన చిత్రణాన్నిబట్టిగాని, తమకు తాముగా ఒక

—కొరవ 7 వ పేజీలో




### తలవంచని యోధుడు తారాసింగ్

సిక్కునాయకుడు, జీవితంలో తలవంచని యోధుడు, 84 ఏళ్ల వృద్ధుడు మాస్టర్ తారాసింగ్ 21 తేది రాత్రి చండీఘర్ ఆస్పత్రిలో అస్తమించాడు.

హిందువుగా పుట్టి, సిక్కు మతాన్ని స్వీకరించి, తాను విశ్వసించిన సిక్కురాజ్యం కోసం లొంగుబాటు లేకుండా జీవితాంతం పోరాడిన యోధుడు. రాజకీయంగా ఆయనతో ఏకీభవించలేనివారుకూడా, తారాసింగ్ చిత్తశుద్ధిని, ఆత్మవిశ్వాసాన్ని, ధైర్యస్థైర్యాలను ప్రశంసిస్తారు.

## హైదరాబాదు లేఖ



### ముఖ్యమంత్రి రాకకై నిరీక్షణ– ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష సమస్య– ఈ సంవత్సరమూ నిరుత్సాహకరమే!

ఈ వారమంతా ఒకరకంగా ప్రశాంతంగానే నడిచిపోయింది. రాజకీయవర్గాలు–అంటే కాంగ్రెస్‌వాదులు ముఖ్యమంత్రి రాకకోసం నిరీక్షిస్తూ కూర్చున్నారు. ఈలోగా ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్ అనుకున్నప్రకారం ప్రదేశ్‌కాంగ్రెస్ కొత్త సభ్యులు ఎన్నికైనట్టు ప్రకటించారు. మరి కొన్ని స్థానాలను ఖాళీగావుంచారు. ఇవి ముఖ్యమంత్రి ఆగమనమనంతరం నిర్ణయమవుతాయి. ఇవి చాలవరకు అధికార వర్గానికి సంబంధించినవే. కొందరు ముఖ్యమంత్రికి, మరికొందరు జె. వి. నర్సింగరావు, కె. వి. నారాయణరెడ్డి ప్రభృతులకు అనుచరులకు సంబంధించినవి; వీటిని ముఖ్యమంత్రిగారే సర్దుబాటు చేస్తారు.

ముఖ్యమంత్రి 23 న ఢిల్లీకిచేరి మరునాడు ఇక్కడికి వస్తారనుకుంటున్నారు. వి. బి. రాజాగారు మంగళవారంనాడు ఢిల్లీ పయనమైవెళ్ళారు. రాష్ట్రంలో కరువుతో బాధపడుతున్నప్రాంతాలకు మైలో, గోధుమలు సరఫరా చేసేటందుకు కేంద్ర ఆహార మంత్రాంగంతో చర్చలుజరిపేటందుకు ఢిల్లీ వెళ్తున్నానని వి. బి. రాజాగారు విలేఖరులకు తెలియజేశారు. ఐతే

—కొరవ 7 వ పేజీలో

## రావు & కిషోర్

శ్రీరంగరాజపురము – స్టోన్‌హౌస్‌పేట,

నెల్లూరు–2.

ఫర్టిలైజరు కార్పరేషన్ – ఇండియా లిమిటెడ్ వారు. వారిచే తయారు చేయబడి, యీ క్రింద వుదహరింపబడిన ఫర్టిలైజర్సును. నెల్లూరుజిల్లాలో పంపిణీ చేయుటకు మమ్ములను హోల్ సేలు డీలరుగా నియమించినారు.

1. ట్రాంబే – నైట్రో ఫాస్ఫేటు 20 : 20
2. ట్రాంబే – నైట్రో ఫాస్ఫేటు 16 : 13
3. ట్రాంబే – యూరియా
4. సింద్రి – అమోనియం సల్ఫేటు
5. సింద్రి – అమోనియం సల్ఫేటు నైట్రేటు
6. సింద్రి – యూరియా
7. నంగల్ – కాలిషియం అమోనియం–నైట్రేటు

పై వుదహరింపబడిన యెరువులను విక్రయించుటకు నెల్లూరుజిల్లాలో ప్రాంతాల వారీగా రిటైలు డీలర్లును నియమించ దలచినాము – డీలరుగా నియమింపబడగోరువారు మాఆఫీసుకు 30–11–67 తేదిలోగా దరఖాస్తులను పంపకోరుచున్నాము.

మా వద్ద కృష్ణాబ్రాండ్ సూపర్‌ఫాస్ఫేటు, జ్యోతిబ్రాండు ప్యాడీ మిక్చరు దొరకును.

